క్లుప్తంగా

మిత్రపక్షాల అభ్యర్థి మల్లన్న గెలుపు ఖాయం

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

సింగరేణి(కొత్తగూడెం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థి తన్మార్ మల్లన్న విజయం ఖాయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ధీమా వ్యక్తం చేశారు. చుంచుపల్లి మండలం బాబూక్యాంపులో ఓటు వేసిన ఆయన మాట్లాడారు. మండలి ఉప ఎన్నికకు కారణమైన బీఆర్ఎస్ మళ్లీ అభ్యర్థిని పోటీకి దింపడం గర్హనీయమన్నారు. ఏదిఏమైనా అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీని పట్టభద్రులు నమ్మే పరిస్థితి లేనందున తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కూనంనేని ధీమా వ్యక్తం చేశారు.

మల్లన్నకే మొదటి ప్రాధాన్యత ఓటు..

ఇల్లెందు: వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైందని ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం తెలిపారు. పట్టభద్రులు కాంగ్రెస్, మిత్రపక్షాల తరఫున పోటీ చేసిన తీన్మార్ మల్లన్నకు ఓటేశారని, నియోజకవర్గంలో మొదటి ప్రాధాన్యత ఓట్లు అత్యధికంగా మల్లన్నకు పడినట్లు తెలుస్తోందన్నారు. గెలుపు కోసం కృషి చేసిన మిత్ర పక్షాలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తల శ్రమకు ప్రతిఫలం ఉంటుంది

ఇల్లెందు: బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్సీగా పోటీ చేసిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పని చేసిన కార్యకర్తల శ్రమకు ప్రతిఫలం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సోమవారం తెలిపారు. గెలుపే లక్ష్యంగా పనిచేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు మిత్రపక్షాల నాయకులకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

బీజేపీకి అనుకూలం..

పాల్వంచరూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల సరళి చూస్తే బీజేపీకి అనుకూలంగా ఉందని జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ అన్నారు. సోమవారం బొల్లోరిగూడెం పోలింగ్ కేంద్రం ఓటింగ్ సరళిని పరిశీలించి, మాట్లాడారు. పట్టభద్రుల ఓటింగ్ చూస్తే బీజేపీ వైపు మొగ్గు కనిపిస్తోందని తెలిపారు. ఆయన వెంట నాయకులు బేతంశెట్టి విజయ్‌కుమార్, పానిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాలు

పాల్వంచరూరల్: సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు (జీలుగు) రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఏఓ శంకర్ సోమవారం తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు మొత్తం 25 టన్నులు అందుబాటులో ఉన్నాయని, విశాల సహకార సంఘం ద్వారా పంపిణీ చేస్తామని, 30 కేజీల బస్తా అసలు ధర రూ.2,790 కాగా సబ్సిడీ ధర రూ.1,674 పోను రైతులు రూ.1,116 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రైతులు భూమికి సంబంధించిన పాస్‌పుస్తకం లేదా ఆధార్ కార్డులను చూపించి తీసుకోవాల్సి ఉంటుందని ఏఓ వివరించారు.

ప్రమాదకరంగా విద్యుత్‌లైన్



పొలంలో ఒరిగిన విద్యుత్ స్తంభం

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల – అనంతారం గ్రామాల మధ్య మొద్దులగూడెం గ్రామానికి వెళ్లే దారి పక్కన ఉన్న వ్యవసాయ పొలాల్లోని 11 కేవీ విద్యుత్‌లైన్ ప్రమాదకరంగా ఉంది. కాకర్ల గ్రామానికి చెందిన ముత్తినేని రామయ్య పొలంలోని విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడంతో కరెంటు తీగలు కిందకు వేలాడుతున్నాయి. పొలాల్లో పనుల నిమిత్తం వెళ్లే రైతులు గానీ, మేతకోసం వెళ్లే పశువులు కిందకు వేలాడుతున్న కరెంటు తీగలు తగిలితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలో కూరగాయల ధరలు కొండెక్కాయి. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం కావడంతో స్థానికంగా పంటలు లేకపోవడం, ఇత ర ప్రాంతాల నుంచి కూరగాయాలను దిగుమతి చేసుకోవడం వల్ల రేట్లు పెరిగాయని వ్యాపారులు, రైతులు పేర్కొంటున్నారు. గతవారం కిలో రూ.20 నుంచి రూ.30 అమ్మిన టమాట ప్రస్తుతం రూ.50 ఉండగా, పచ్చిమిర్చి ధర ఒక్కసారిగా పెరిగిపోయి కిలో రూ.120 అమ్ముతున్నారు. కాకరకాయలు, కంచకాకరకాయలు, బీరకాయలు, దొండకాయలు రూ.80, అల్లం రూ.200, ఎల్లిపాయాలు రూ.300 విక్రయిస్తున్నారు. ఎండలతో పాటుగా కూరగాయల ధరలు పెరిగిపోవడం వల్ల కొనుగోలు చేయలేక పలు వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉపఎన్నిక

వరంగల్ – నల్లగొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పట్టభద్రులు ఓటు వేసేందుకు బారులుదీరారు. దివ్యాంగులు, దంపతులు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఓటర్లు ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది, పోలీసులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించారు. పలు పోలింగ్ కేంద్రాలను ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించారు. మొత్తమ్మీద ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సజావుగా సాగింది.

-సాక్షి నెట్‌వర్క్



చుంచుపల్లి: బాబూక్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేంద్రంలో పట్టభద్రులు



జూలూరుపాడు: ఓటు వేసిన సీనియర్ సిటిజన్ బాపట్ల వెంకటేశ్వరరావు



సింగరేణి(కొత్తగూడెం): ఓటు వేసిన సింగరేణి ఎస్‌ఓటూ డైరెక్టర్(పా) వరప్రసాద్



టేకులపల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న సులానగర్‌కు చెందిన నవవధువు



చుంచుపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో జీఎల్ఓలు, సిబ్బంది



కొత్తగూడెంరూరల్: శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఓటు వేసేందుకు నిల్చున్న ఓటర్లు



కొత్తగూడెంఅర్బన్: పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న ట్రైనీ ఏఎస్పీ



పాల్వంచ: డీఏవీ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులు



ఇల్లెందు: గోవింద్ సెంటర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓటేసిన టీచర్లు



టేకులపల్లి: స్థానిక పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన మహిళా పట్టభద్రులు



ఇల్లెందు: ఓటింగ్ తీరును పరిశీలించిన ఎంపీ రవిచంద్ర, హరిప్రియ, దిండిగాల రాజేందర్



జూలూరుపాడు: ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు



సింగరేణి(కొత్తగూడెం) : ఓటు వేసిన వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ దంపతులు



ఇల్లెందు: ఓటింగ్ సరళిని పరిశీలించి వస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ



పాల్వంచ: పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, నాయకులు



సూపర్‌బజార్(కొత్తగూడెం): పోలింగ్ కేంద్రం బయట మాజీ ఎమ్మెల్యే వనమా, కాపు సీతాలక్ష్మి



జూలూరుపాడు: పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ జీవన్‌రాజు, పోలీస్ సిబ్బంది



జూలూరుపాడు: ఓటు వేసిన దంపతులు



సుజాతనగర్: స్థానిక పాఠశాలలో ఓటు వేసేందుకు వరుసలో నిల్చున్న పట్టభద్రులు



పాల్వంచ: పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెంఅర్బన్: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సీనియర్ పట్టభద్రుడు



కొత్తగూడెంటౌన్: ఓటు వేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య

తక్షణమే రుణమాఫీ చేయాలి

టేకులపల్లి: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని, కల్తీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని, తడిసిన ధాన్యం కొని రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదళ్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. వర్షాకాలం ముందుగా ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించకుండా కాలయాపన చేయడంతో రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను 75 శాతం సబ్సిడీపై అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు జె.సీతారామయ్య, ఎల్.విశ్వనాథం, ఎండీ రాసుద్దీన్, నర్సింగ్, కిరియ, జార్జి, రామ, లక్ష్మణ్, ఈర్య, జాంబు, శంకర్, జారు తదితరులు పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ గౌస్

జూలూరుపాడు: స్థానిక సొసైటీ కార్యాలయంలో సోమవారం నకిలీ విత్తనాలపై రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జూలూరుపాడు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ఎంఏ గౌస్ మాట్లా డుతూ లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, గుడ్డ సంచుల్లో అమ్మే విత్తనాలను కొనొద్దని, గ్రామాల్లో ఎవరైనా అమ్మితే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి తప్పని సరిగా రశీదు పొందాలని రైతులకు ఆయన సూచించారు.

కొత్తకాలనీలో వీధిలైట్ల ఏర్పాటు

ఇల్లెందు: పట్టణంలోని సీఈఆర్ క్లబ్, కొత్తకాలనీకి విద్యుత్ లైట్ల కాంతులు విరజిమ్మనున్నాయి. ఇటీవల జేకే బస్టాఫ్ నుంచి కొత్త కాలనీ, ఓసీ వరకు నూతనంగా వీధిలైట్లు ఏర్పాటు చేస్తుండగా సోమవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనలతో కొత్తకాలనీ, జేకే ఓసీ వైపు వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయనున్నామని, వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



పనులను పరిశీలిస్తున్న చైర్మన్ డీవీ

జూలూరుపాడులో ఎమ్మెల్యే పర్యటన

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పర్యటించారు. జూలూరుపాడు న్యూకాలనీకి చెందిన పత్తిపాటి దేవదానం – మేరి దంపతుల కుమారుడు అభిషేక్, రాజేశ్వరి వివాహ కార్యక్రమానికి, వెంగన్నపాలేనికి చెందిన యలమద్ది కామేశ్వరరావు తల్లి తులశమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. లేళ్ల వెంకటరెడ్డి, బొర్రా రాజశేఖర్, మాళోత్ మంగీలాల్‌నాయక్, మధుసూదన్‌రావు, నరసింహారావు, సురేశ్ పాల్గొన్నారు.

మొక్కలు, పిచ్చుకల సంరక్షణ అభినందనీయం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెంనకు చెందిన రాజశేఖర్ మొక్కలు, పిచ్చుకల సంరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి – కృష్ణ దంపతులు అభినందించారు. సోమవారం ఆయన పిచ్చుకల గూడును చైర్ పర్సన్ సీతాలక్ష్మి దంపతులకు అందజేసి పిచ్చుకల సంరక్షణకు ఆహారం సమకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా సీతాలక్ష్మి మాట్లాడుతూ రాజశేఖర్ సేవలను అభినందించగా.. ఎండీ గౌస్, ఎండీ ఖాజా, షమీ, షరీఫ్, సుందర్‌పాసీ, కనకరాజు, సూరిబాబు, పెంటయ్య, రహీం పాల్గొన్నారు.



చైర్‌పర్సన్ దంపతులకు పిచ్చుక గూళ్లు అందజేస్తున్న రాజశేఖర్

పండ్ల విక్రయాలతో ఉపాధి

- రోడ్డు పక్కన షెడ్డు వేసుకుని అమ్మకాలు
- జోరుగా సాగుతున్న కొనుగోళ్లు

సుజాతనగర్: గతంలో వేసవి వచ్చిందంటే పొలం పనులు లేక ఇల్లు ఎట్లా గడవాలో తెలియక.. పనుల కోసం దూర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. కొన్ని కుటుంబాల వారు మాత్రం ఉపాధి కోసం ఎవరిపైనా ఆధార పడకుండా రహదారి పక్కన పండ్ల వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. పుచ్చకాయలు, యాపిల్, దానిమ్మ, బత్తాయి, ద్రాక్ష, సపోట, కర్బూజ, మామిడి, జామ, మొక్కజొన్న కంకులు, అరటి కాయలు తదితర పండ్లను ఇతర ప్రాంతాల్లో కొనుగోలు చేసి, మారు బేరం కింద వాటిని విక్రయించి వేసవిలో డబ్బులు సంపాదిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వేసవి కాలం వచ్చిందంటే చాలు జీవనోపాధి కష్టంగా మారుతుంది. వలస వెళ్లి ఎక్కడెక్కడో పనులు చేసుకుంటూ వేసవి కాలాన్ని వెళ్లదీస్తుంటారు. మండలంలోని వేపలగడ్డ, సుజాతనగర్ తదితర గ్రామాలకు చెందిన మారుబేరగాళ్లు ఆటోల సహాయంతో పండ్లను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. రహదారుల వెంట పండ్లను విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రజలకు వేసవితాపం నుంచి ఉపశమనం కల్పిస్తూ ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు, వ్యాపారం చేసుకుంటూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాహనదారులు, పాదచారులకు పండ్లను విక్రయిస్తున్నారు.



రహదారి పక్కన పండ్లు విక్రయిస్తున్న మహిళ

వేసవిలో కరువును జయిస్తున్నాం.

గతంలో వేసవికాలం వచ్చిందంటే చాలు.. రోజు గడవటం చాలా కష్టంగా ఉండేది. ఇంటిల్లిపాది ఉపాధి పని దొరక్క తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. కానీ, రెండేళ్ల నుంచి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాం. రోడ్డు పక్కన పండ్లు విక్రయిస్తూ రోజుకు రూ.500 వరకు సంపాదించుకుంటున్నాం. ఆర్థికంగా ఇబ్బంది లేకుండా కుటుంబాన్ని పోషించుకుంటున్నాం.



కత్తి బాలకృష్ణ, పండ్ల వ్యాపారి